- కేజ్రీవాల్‌ను ఇరికించినందుకే మాగుంటకు టికెట్
- బీజేపీ అభ్యర్థుల్లో 28 శాతం జంప్ జిలానీలే
- దేశ తొలి ప్రధాని సుభాష్ చంద్రబోస్: కంగన
- దేశంపై ప్రొస్టేట్ క్యాన్సర్ పడగ
- అమెరికాలో 4.8 తీవ్రతతో భూకంపం

..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA



పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..



శనివారం SATURDAY 6.4.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 16 Pages: 16 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 302 ‖ వెల (Price) రూ.6.50 | PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD www.ntnews.com /ntdailyonline


## సంక్షోభంలో మన ఎవుసం.. తెలంగాణలో 2014కు ముందు సీన్ పునరావృతం

"తెలివితక్కువ, అసమర్థ, అవివేక, చవట, దద్దమ్మ, దరిద్ర, అర్భక ప్రభుత్వ పాలన వల్లే ఈ కరువు. నీటి నిర్వహణ తెల్వని లత్కోరు పాలకులు వీళ్లు. వీళ్ల మెడలు వంచుతం. ప్రజలకు ఎక్కడ కష్టమొస్తే అక్కడికి వస్తం."



కరీంనగర్ జిల్లా మొగ్దుంపూర్‌లో పంట నష్టపోయిన రైతులతో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ అధినేత కే చంద్రశేఖర్‌రావు. చిత్రంలో బీఆర్‌ఎస్ నేతలు వినోద్, గంగుల కమలాకర్, కౌశిక్‌రెడ్డి, బాల్క సుమన్ తదితరులు

"చివరి శ్వాస వరకు పులిలాగ కొట్లాడుతా. ఎట్టి పరిస్థితుల్లోనూ తెలంగాణకు అన్యాయం జరగనివ్వను. కేసీఆర్ బయల్దేరిండు. ఇక ఆగడు. ఎక్కడ సమస్య ఉన్నా అక్కడ వాలి పోతా! సమస్య పరిష్కారమయ్యేదాక పోరాడుతం."

# ఇందిరమ్మ రాజ్యం.. ఇకిలించినట్టే!

- పంటెండని జిల్లా లేదు, మోటరు కాలని ఊరు లేదు
- ఇవాళ రాష్ట్రంలో ప్రతి పల్లె నీళ్లు లేక రోదిస్తున్నది
- ఇది లత్కోరు కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువు
- కేసీఆర్ బయల్దేరిండు, ఇకపై ఏదీ ఆగదు: కేసీఆర్



కరీంనగర్ జిల్లా రామడుగు మండలం వెదిర గ్రామంలో పంట నష్టపోయిన ఓ రైతుతో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ అధినేత కే చంద్రశేఖర్‌రావు

## ప్రజలు తిరగబడతరు

పంటలు మొత్తం కొంటం.. రూ.500 బోనస్ ఇస్తమన్నరు. ఇవ్వకపోతే మీరు బోగస్ అని రైతులు కర్రుకాల్చి వాత పెడతరు.

రాష్ట్రంలో పండిన ప్రతి పంట కొనాలే. మేం జొన్నలు కొనం, అవి కొనం అంటే కలవదు బిడ్డా. రైతులు పులుల్లాగా మీ గొంతు కరిచి చంపుతరు జాగ్రత్త.

కల్యాణలక్ష్మికి తులం బంగారం కలిపి ఇస్తమని వాగ్దానం చేసినరు. ఈ ముఖ్యమంత్రికి.. మార్కెట్ల తులం బంగారం దొరుకుతలేదా? తులం బంగారం రానోళ్లు కాంగ్రెస్ పార్టీకి కర్రుకాల్చి వాతపెడతరు.

గొర్ల యూనిట్లు బంద్.. ఇస్తరా.. చస్తరా.. ఏం చేస్తరో చెప్పరు. కాంగ్రెస్‌ను శిక్షించేందుకు యాదవ సోదరులు రెడీగా ఉన్నారు.

చేనేత కార్మికులు దొబ్బి తిన్నరు అంటరా? నిరోధ్‌లు.. పాపడాలు అమ్ముకొని బతకమంటరా? చేనేత కార్మికులు పులిబిడ్డలై గర్జిస్తరు తస్మాత్ జాగ్రత.



కరీంనగర్ రూరల్ మండలం మొగ్దుంపూర్‌లో సాగునీరు లేక పంటను కోల్పోయిన ఓ రైతు చేయి పట్టుకొని భరోసా ఇస్తున్న బీఆర్‌ఎస్ అధ్యక్షుడు కే చంద్రశేఖర్‌రావు

## ఇదా పరిపాలన.. దీనికి రెఫరెండమా?.. సిగ్గుందా?

- కాళేశ్వరం కూలిందన్నరు కదా; మరి నీళ్లెట్ల ఎత్తారు?
- వాన పడంగనే మోటర్లు నడపాల్సిందే, నింపాల్సిందే
- లేకుంటే మిమ్మల్ని పండబెట్టి తొక్కి నేనే నడుపుత
- 50 వేల మంది రైతులను తీస్కొని మేడిగడ్డ దగ్గరికి పోత
- ప్రైవేటు అప్పుల ఊబిలో రైతులు చిక్కుకుంటున్నరు
- రుణమాఫీ వెంటనే చేసి, బ్యాంకు లోన్లు ఇప్పించాలి
- రాష్ట్రంలో పండిన జొన్న పంటను మొత్తం కొనాల్సిందే
- జొన్నలతో సహా అన్ని పంటలకు 500 బోనస్ ఇవ్వాలి
- నేతన్నలకు వెంటనే బకాయిలు, వర్క్‌ఆర్డర్లు ఇవ్వాలి
- కరీంనగర్‌లో నాలుగు సజీవ జలధారల్ని సృష్టించినం
- నాలుగు నెలల్లోనే కాంగ్రెస్ వాటిని మాయం చేసింది
- చనిపోయిన రైతుల జాబితాను సర్కారుకిచ్చినం
- అడిగిన 4 గంటలలోపే సీఎస్‌కు అందజేసినం
- కుటుంబానికి 25 లక్షల పరిహారం అందజేయాలె
- వారందరినీ తప్పకుండా పరామర్శించాలె
- ఎండిన పంటల లెక్కలు తీసే పని మొదలుపెట్టాలి
- ఎండిన ప్రతి ఎకరాకు 25 వేల పరిహారం ఇవ్వాలె
- హైదరాబాద్‌లో నీళ్ల సమస్య ఎందుకొచ్చింది?
- వాటర్ ట్యాంకర్లు ఉచితంగా ఇవ్వాల్సిందే
- బడిపోరగాళ్ల బ్రేక్‌ఫాస్ట్ ఎత్తగొడ్తరా?
- కాంగ్రెస్‌పై బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ నిప్పులు
- కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల్లో రైతులకు భరోసా

హైదరాబాద్, ఏప్రిల్ 5 (నమస్తే తెలంగాణ): 'తొమ్మిదేండ్లు నడిచిన కరెంటును నడిపే తెలివి తేటలు లేవు. ఆరేండ్లు బ్రహ్మాండంగా నడిపిన మిషన్ భగీరథను నడిపే తెలివితేటలు లేవు. పంటలకు సాగునీరు ఇయ్యరాదు. రైతులకు మోసం.. యాదవులకు మోసం.. కొత్త రేషన్ కార్డుల వాగ్దానంపై మోసం.. మహాలక్ష్మి పేరుతో ప్రతి మహిళకు రూ.2,500 ఇస్తమని మోసం.. పింఛన్లు పెంచుతమని మోసం. అడిగితే రైతులను చెప్పుతో కొడుతమంటరు.. చేనేత కార్మికులను నిరోధ్‌లు, పాపడాలు అమ్ముకోమంటరు. ఇదా రాజ్యం నడిపే తీరు. ఇందిరమ్మ రాజ్యంలో ఇకిలిచ్చినట్టు అయ్యింది' అని బీఆర్‌ఎస్ అధినేత కే చంద్రశేఖర్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఎండిన పంట పొలాలను పరిశీలించేందుకు శుక్రవారం ఆయన కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో పర్యటించారు. అనంతరం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ విధానాలు, చేతగానితనంతో నాలుగు నెలల్లోనే రాష్ట్రాన్ని ఆగం పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క ముక్కలో చెప్పాలంటే 2014కు ముందు తెలంగాణ పడిన గోస ఇప్పుడు పునరావృతం అయిందన్నారు. ఓవైపు కాంగ్రెస్ అసమర్థ పాలనను దుయ్యబడుతూనే.. నాలుగు నెలలు ఓపిక పట్టామని, ఇకపై › 4వ పేజీలో

"తెలంగాణలో ఇప్పుడు పంటలెండని జిల్లాలేదు. కరెంటు మోటరు కాలని ఊరు లేదు. ఉల్టాసీదా వాగ్దానాల పేరుతో ఆశపెట్టి, కాయగొరుకుడు మాటలు చెప్పి, మోసం చేసి, మంచిగున్న వాళ్ల నోట్ల మట్టిగొట్టింది కాంగ్రెస్. 14 ఏండ్ల కిందటి గతి మళ్లా వచ్చింది. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయమే సంక్షోభంలో పడింది.

*రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ ధైర్యం చెడొద్దు. ఎన్నికలు అయిపోయినంక వేలాది రైతులం మేడిగడ్డకు పోదాం. నీళ్లు మన పొలాలకు ఎట్ల రావో చూద్దాం. రేపు వానలు పడంగనే కాళేశ్వరం నీళ్లు ఎత్తిపోయకపోతే, 50 వేల మంది రైతుల్ని తీసుకుని, ఈ కాంగ్రెసోళ్లను పండవెట్టి తొక్కుకుంటూ పోయి, మోటర్లు నడిపిస్తం. నేనే కుర్చీ ఏసుకొని కూచుని నడిపిస్త. ఎవడడ్డొస్తడో చూస్త. రైతులు పోరాటానికి సిద్ధంగ ఉండాలె. రాష్ట్రం రణరంగమైతే కానీ!*

*రేవంత్ అడిగిండు కదా! 48 గంటల్లో కాదు; అడిగిన నాలుగు గంటల్లోనే, 209 మంది ఆత్మహత్య చేసుకున్న రైతుల వివరాల్ని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి అందించినం. తర్వాత ఉలుకు పలుకు లేదు. వారి కుటుంబాలను పరామర్శించాలె. 25 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలె. లేకుంటే వాళ్ల ఉసురు, పాపం తగలడం ఖాయం.*

నేతన్నలు చనిపోయే పరిస్థితి ఉంది అంటే ఇంకో కాంగ్రెసోడు నేతన్నల్ని నిరోధ్‌లు, పాపడాలు అమ్ముకొని బతుకుమంటడా? కుక్కల కొడుకుల్లారా? మీరు మనుషులా? నేతన్నల్ని దొబ్బితిన్నారని తిడతారా దొంగ నా కొడుకుల్లారా? లక్షలాదిగా ఉండే నేతన్నల మనోభావాలు దెబ్బతీస్తరా? నేతన్నల బకాయిలు వెంటనే విడుదల చేయాలె. ఆర్డర్లు రావాలె. లేదంటే రాష్ట్రమంత రణరంగం చేసి, ఫుట్‌బాల్ ఆడుతం జాగ్రత్త."



శాంతిస్వరూప్ కన్నుమూత › ॥


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| | 154 | 255 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| ₹ 51 | 176 | 290 |

Conditions Apply. Issued in the interest of consumers


## దళితబంధుపై విజి'లెన్స్'

- నిధులు దుర్వినియోగం అయ్యాయని విచారణకు ఆదేశించిన రాష్ట్ర ప్రభుత్వం
- వికారాబాద్ జిల్లాలో 10 రోజుల నుంచి ఎంక్వైరీ
- లబ్ధిదారుల వ్యాపారాలపై విజిలెన్స్ అధికారుల ఆరా
- పథకంపై బురదజల్లేందుకు రేవంత్ సర్కారు యత్నం
- రెండో విడత నిధులను వెనక్కి తీసుకున్న వైనం




వికారాబాద్, ఏప్రిల్ 5 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలోని దళిత కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన 'దళితబంధు' పథకంపై నీలినీడలు కమ్ముకున్నాయి. ఇప్పటికే ఎన్నో దళిత కుటుంబాల్లో వెలుగులు నింపిన ఈ పథకంపై బురదజల్లేందుకు సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. 'దళితబంధు'ను రద్దు చేస్తారని ప్రచారం జరగడంతో ఈ పథకాన్ని కొనసాగించాలని వికారాబాద్ జిల్లాలో ఇప్పటికే అనేక దళిత కుటుంబాలు కలెక్టర్‌తోపాటు సంబంధిత అధికారులకు విన్నవించాయి. కానీ, అందుకు ప్రభుత్వం సానుకూలంగా లేనట్టు తెలుస్తున్నది. 'దళితబంధు' నిధులు దుర్వినియోగమైనట్టు ఫిర్యాదులు వచ్చాయంటూ ప్రభుత్వం ఇప్పటికే ఈ పథకంపై విజిలెన్స్ ఎంక్వైరీ జరపాలని ఆదేశించింది. దీంతో వికారాబాద్ జిల్లాలో 'దళితబంధు' తొలి విడత లబ్ధిదారులపై విజిలెన్స్ బృందం విచారణ మొదలుపెట్టింది. ఈ పథకం కింద వారు ఏర్పాటు చేసుకున్న వ్యాపారాలపై అధికారులు గత పది › 12వ పేజీలో



## వస్త్ర పరిశ్రమలో ఆకలి కేకలు

- 2014కు ముందు దుస్థితి పునరావృతం
- బకాయిలు ఇవ్వని కాంగ్రెస్ సర్కార్
- ప్రమాదంలో నేత కార్మికుల బతుకులు

నేడు సిరిసిల్లలో జేఏసీ ఆధ్వర్యంలో నేతన్న గర్జన సభ › 6

## పార్టీ మారితే వేటు!

- ఆటోమెటిక్‌గా సభ్యత్వాలు రద్దు
- రాజ్యాంగంలోని పదో షెడ్యూల్‌కు సవరణ
- ఫిరాయింపుదారులను ప్రోత్సహించం
- పాంచ్ న్యాయ్...పచ్చీస్ గ్యారెంటీ పేరుతో మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ హామీ
- పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూనే అనర్హులుగా ప్రకటిస్తామనటంపై విస్మయం

హైదరాబాద్, ఏప్రిల్ 5 (నమస్తే తెలంగాణ): ఒక పార్టీ నుంచి ఎంపీ లేదా ఎమ్మెల్యేగా ఎన్నికై రాజీనామా చేయకుండానే మరో పార్టీలో చేరితే ఆటోమెటిక్‌గా అనర్హత వేటు పడేలా రాజ్యాంగంలోని పదో షెడ్యూల్‌లో సవరణ తీసుకొస్తాం.. ఇది కాంగ్రెస్ మ్యానిఫెస్టోలోని హామీ. పాంచ్ న్యాయ్... పచ్చీస్ గ్యారెంటీ పేరుతో ఏఐసీసీ శుక్రవారం ఢిల్లీలో విడుదల చేసిన మ్యానిఫెస్టోలో ఈ అంశంపై › 12వ పేజీలో

## ఆ మాటనడానికి సిగ్గులేదా?

- బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలను చేర్చుకుని పార్టీ ఫిరాయింపులపై చట్టం తెస్తరా?
- హామీలు నిలబెట్టుకోని చరిత్ర మీది.. బోనస్ పేరుతో కాంగ్రెస్ బోగస్
- 4 నెలలైనా ఒక్క హామీకీ దిక్కులేదు.. రైతుల ఆత్మహత్యలకు బాధ్యత మీదే

రాహుల్‌గాంధీకి హరీశ్‌రావు బహిరంగ లేఖ › ॥